మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# కార్పొరేట్ స్థాయిలో డిజిటల్ విద్య

- 2డి 3డి చిత్రాల ద్వారా మరింత సులభం
- డిజిటల్ పుస్తకాల ద్వారా 23% పెరిగిన ఉత్తీర్ణత
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- డిజిటల్ కంటెంట్ పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో నిపుణులైన ఉపాధ్యాయులు శ్రమ కోర్చి రూపొందించిన డిజిటల్ కాంటెంట్‌ను మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఉన్నత పాఠశాలలకు అందిస్తున్నట్లు మహబూబ్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు డిజిటల్ కాంటెంట్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేలా 3 సంవత్సరాల పాటు150 మంది నిపుణులైన ఉపాధ్యాయులు, ఎనిమెటర్‌లు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు తో ఎంతో శ్రమించి అద్భుతంగా డిజిటల్ కాంటెంట్ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ డిజిటల్ కాంటెంట్‌ను స్పాన్సర్ల సహాయంతో ఉచితంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు బోధన చేసేందుకు డిజిటల్



హాజరైన ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా, ఒక్కో పాఠశాలకు సుమారు రూ. 60 వేల ఖర్చుకాగల డిజిటల్ కాంటెంట్‌ను మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని 8,9,10 తరగతి చదువుతున్న 43 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్పాన్సర్ల ద్వారా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి అద్భుత బోధనతో వారి భవిష్యత్ కు మంచి పునాది వేయాలని అన్నారు. గత సంవత్సరం ఉచితంగా సరఫరా చేసిన పుస్తకాలు చదవడం వలన పదవ తరగతిలో 23 శాతం ఉత్తీర్ణత పెరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్‌లో కూడా చదువు కోవచ్చని అన్నారు. మహబూబ్‌నగర్‌లో -మిగతా4లో..

కాంటెంట్‌లోడ్ చేయడంజరిగిందని అన్నారు. ముఖ్యంగా క్లిష్టమైన సైన్స్ సబ్జెక్ట్‌లు, భౌతిక, రసాయన, జీవ శాస్త్రం లోని పాఠ్యాంశాలు 2డి,3డి బొమ్మల తో ఉపాధ్యాయుడు బై లింగ్యువల్ తెలుగు, ఇంగ్లిష్ లో విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించటం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు శ్రమ తగ్గుతుంది విద్యార్థులకు సులభంగా అర్థం అవుతుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు కూడా సులభంగా బోదించగలరని అన్నారు. బైజుస్ వంటి సంస్థలు ప్రైవేట్‌లో ఒక్కో విద్యార్థికి రూ.80 వేలు అమ్మే డిజిటల్ కాంటెంట్‌ను కాంటెంట్‌ను ఉపాధ్యాయులు బాగా ప్రాక్టీస్ చేసి డిజిటల్ బోర్డుపై 2దీ,3దీ చిత్రాల ద్వారా విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించాలని అన్నారు. విద్యార్థులు మాములుగా 10 శాతం అర్థం చేసుకొనే వారు డిజిటల్ కాంటెంట్ ద్వారా 90 శాతం క్లిష్టమైన సైన్స్ సబ్జెక్ట్‌లు సులభంగా అర్థం చేసుకొని శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకుని మంచి శాస్త్రవేత్తలుగా ఉన్న చదువులు చదివేలా ఎదుగుతారని అన్నారు. ఉపాధ్యాయులు మనస్ఫూర్తిగా సహకరించాలని, డిజిటల్ కాంటెంట్ ప్రాక్టీస్ చేసి పాఠ్యాంశాలు బోధించాలని, ఉత్తమ



సర్వే అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# నో సండే.. నో హాలిడే

- ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలి : నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- పేట మున్సిపాలిటీలో సర్వే తీరుపై కలెక్టర్ అసహనం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త :** ఈ నెల 29 సండే నో హాలిడే అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సర్వే సిబ్బందికి తేల్చి చెప్పారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని 7,8 వార్డులలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శనివారం కలెక్టర్ పర్యవేక్షించారు. ముందుగా 8 వ వార్డు అశోక్ నగర్‌లో పరిశీలనకు వెళ్లిన కలెక్టర్ సర్వే ఎందుకు వేగంగాచేయడం లేదని అందుబాటులో ఉంటారని సర్వర్ సమస్య కూడా ఉండదని కలెక్టర్ తెలిపారు. వార్డుల వారీగా సర్వే రిపోర్ట్‌ను చూసిన కలెక్టర్ పట్టణంలోని వార్డులలో సర్వే ఇంత నెమ్మదిగా జరుగుతుంటే మీరేం చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ సునీతపై అసహనం వ్యక్తం చేశారు. లోయెస్ట్ పర్ఫామెన్స్ ఉన్న వార్డు అధికారులకు

వార్డు ఆఫీసర్‌ను ప్రశ్నించారు. సర్వర్ రావడం లేదని వార్డ్ ఆఫీసర్ చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా సరిహద్దులో గల కృష్ణ, మాగనూరు లాంటి ప్రాంతాలలో సర్వే సమస్య లేదని, జిల్లా కేంద్రంలోనే సర్వర్ ఎందుకు రావడం లేదన్నారు. కారణాలు చెప్ప కుండా సర్వేను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. వలస వెళ్లిన వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వారిని ఇక్కడికి రప్పించి వివరాలను నమోదు చేసుకో వాలని సూచించారు. మారుమూల ప్రాంతాలలో సర్వేను ఉదయం 7 గంటలకు ప్రారంభిస్తే, మున్సి పాలిటీలో వార్డు ఆఫీసర్లు ఉదయం 10 గంటల తర వాతే సర్వేకు వెళ్తున్నారని, ఎవరెవరు ఎప్పుడు సర్వేకు వెళ్తున్నారో తాను ఆన్ లైన్‌లో చూస్తూనే ఉన్నానని స్పష్టం చేశారు. మున్సి పాలిటీ ప్రాంతాలలో ఉదయం 6 గంటల నుంచే సర్వే ప్రారంభించాలని, ఆ సమ యంలో దరఖాస్తుదారులు మెమోలు జారీ చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం 7 వ వార్డు పరిధిలోని భీమండి కాలనీలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించిన కలెక్టర్ ఆ వార్డు సర్వే కేవలం 20 శాతం ఉండటంపై కమిషనర్, వార్డ్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా మున్సిపాలిటీల కంటే జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలోనే నెమ్మదిగా సాగుతుందని, వేగం పెంచాలన్నారు. ఈనెల 29 సండే అయినా నో హాలిడే అని రెండు రోజుల్లో సర్వే వందశాతం పూర్తయ్యేలా చూడాలనికమిషనర్, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నిరీక్షణ



ఎండిన ధాన్యాన్ని ట్రాక్టర్లో నింపుతూ వేరే కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్న దృశ్యం

- నాణ్యత ప్రమాణాలు ఉన్న నాన్చుడు ధోరణి
- రోజులు గడిచిన పట్టించుకునే అధికారులు లేరు

**చిన్నంబావి, డిసెంబరు 28 ప్రభాతవార్త :** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం ఎండిన కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వలన వరి ధాన్యం పండించిన రైతులు పడిగాపులు కాస్తున్నారు. మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు గత ఐదు రోజులుగా వరి ధాన్యం చిన్నంబావి మండల కేంద్రంలో ధాన్యాన్ని ఆరబోసుకొని అధికారుల చుట్టూ తిరిగిన ఇప్పుడు అప్పుడు అంటూ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కొనకుండా రైతులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోయారు. లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన మహేశ్వ రెడ్డి, మహేందర్ రెడ్డి, శంకర్, బాలపీర్, దర్గమ్మ, చిన్న స్వాములు, స్వామి నాయుడు, భాస్కర్ రెడ్డిలు రోజుల తరబడి ధాన్యాన్ని ఆరబోసిన ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. సన్న వడ్లకు 15 మ్యాచర్, దొడ్డు వడ్లకు 14 శాతం మ్యాచరు ఉన్నా కూడా కొనుగోలు చేయడం లేదని వాపోయారు. అసలే వాతావరణం మబ్బులతో ఉండగా, రైతులు అడవిలో రాత్రి, పగలు కాపు కాస్తూ -మిగతా4లో..

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 28 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, సర్వే చేస్తున్న సిబ్బందితో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే అషామాషిగా చేయవద్దని, నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యే విధంగ సర్వేజరగాలని ఆదేశించారు. అర్హత ఉన్న వారికి కాకుండా అనర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా తప్పులు చేస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే చేసే ముందు రోజు దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఇల్లు ఫోటో అందులో ఉన్న మౌలిక వసతుల ఫోటో తీసుకోవాలని, అదేవిధంగా కొత్తగా ఇల్లు నిర్మించుకొనున్న ఖాళీ స్థలం ఫోటో తీసుకొని జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. స్వంత స్థలం కాకుండా ప్రభుత్వ స్థలం చూపిస్తే అంగీకరించవద్దని సూచించారు. సర్వే అనేది చాలా నాణ్యతతో కూడినదై ఉండాలని ఆదేశించారు. సర్వే సకాలంలోపూర్తి చేయాలని, అదే సమయంలో నాణ్యతతో కూడినదై ఉండాలని ఆదేశించారు. లాగిన్‌లు తీసుకొని సర్వే చేయకుండా ఉన్న సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటి వరకు లక్ష్యం మేరకు సర్వే పూర్తి చేయని మండల అధికారులపై కలక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 27 నాటికి వనపర్తి జిల్లాలో 84141 దరఖాస్తులు సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జడ్పి సీఈఓ యాదయ్య, డి.పి. ఒ సురేష్, హౌసింగ్ డి.ఈ విటోబా, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భయం లేకుండా బాగా చదవాలి

◆ తెలంగాణ ఇంటర్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రీన్ జోన్ ఉండటం సంతోషంగా ఉందని ఇంటర్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ ఇంటర్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి, లెక్చరర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన విద్య ప్రణాళికలను, రికార్డులను, విద్యార్థుల హాజరు, యూనిట్ టెస్టు పరీక్షల ఫలితాలు, వార్షిక పరీక్షల కు సంసిద్ధత, విద్యార్థుల లాంగ్ ఆబ్సెంట్ గురించి తనిఖీ చేసి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచడమే కాక ఫలితాల శాతాన్ని పెంచాలని లక్ష్మారెడ్డి సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగర్ కర్నూల్ జిల్లాలో చక్కటి విద్యను అందిస్తూ ప్రిన్సిపాల్, అధ్యాపకుల సమిష్టి కృషితో మంచి ఫలితాలను సాధిస్తుందని, భవిష్యత్తులో నిర్వహించబోయే వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. కళాశాలకు కావాల్సిన మౌళిక సౌకర్యాలు త్వరలోనే అందిస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూవిద్యార్థులు భయం లేకుండా బాగా చదవాలని, కళాశాలకు రెగ్యులరుగా హాజరైమంచి ఫలితాలు తీసుకొచ్చి కల్వకుర్తి కళాశాలకుఇంకా మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి కళాశాలలో విద్యార్థులకు చక్కటి యూనిఫామ్, ఐడి కార్డ్స్ ఏర్పాటు చేసివిద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించేలా కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందం గౌడ్, మహబూబ్ అలీ, మల్లేష్, భీమేష్, రాజేష్, బాలరాజ్, శ్రీనివాస్, మల్లికార్జున్, పరశురాం, శ్రీనివాస్, జుబేర్, గిరిబాబు, లక్ష్మికాంత్ సాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

● జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, డిసెంబరు28 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించి జిల్లాను అగ్రగామిగా నిలపాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రోడ్లు, భవనాల అతిథి గృహంలో పీఆర్టీయూ తెలంగాణ నవాబుపేట మండలం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం2025 కాలమానిని (క్యాలెండర్)ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చి ఇంతకు ముందెన్నడూ లేని విధంగా పాఠశాలలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించడమే కాకుండా నూతన ఉపాధ్యాయులను నియమించిందని తెలిపారు.

**పీఆర్టీయూ తెలంగాణ కృషి అభినందనీయం:** ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ తెలంగాణ ముందు వరుసలో ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా ఉపాధ్యాయులు గ్రామాలలో చైతన్యం తీసుకురావాలని జడ్చర్ల ఎమ్మెల్యే పీఆర్టీయూ తెలంగాణ నాయకులతో అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చెడు వ్యసనాలకు బానిసలై విద్యార్థుల భవిష్యత్తు ను నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యార్థుల విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించేలా ఉపాధ్యాయులు గ్రామాలలో చైతన్యం తీసుకొని రావాలని ఆయన కోరారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించడానికి స్టడీ మెటీరియల్ ముద్రిస్తున్నామని, త్వరలోనే ఆ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తామని తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతిసింగ్ ఆధ్వర్యంలో పీఆర్టీయూ తెలంగాణ నవాబుపేట మండల శాఖ అధ్యక్షులు శ్యామ్ సుందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణరూపొంచిన నూతన సంవత్సరకాలమానిని (క్యాలెండర్) ను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యేను జిల్లా అధ్యక్షులు శ్యామ్‌బాబు, జిల్లా ప్రధానకార్యదర్శి రమాకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌లు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సిములు, మండల కోశాధికారి భీమ్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు పూర్వవైభవం రావాలి

● నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి ● అజ్మీర్ దర్గాకు చాదర్ పంపిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



చాదర్ సమర్పిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ముస్లింలు అత్యంత పరమ పవిత్రంగా భావించే అజ్మీర్ దర్గాకు మాజీ మంత్రి , మహబూబ్‌నగర్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి చాదర్ గిలాస్ పంపించారు. జడ్చర్ల పట్టణానికి చెందిన ఇబ్రహీం చిస్తీ అహ్మద్ చిస్తీ అబ్రవర్ చిస్తీ ఇంతియాజ్ చిస్తీ ఆదివారం అజ్మీర్ దర్గా దైవదర్శనానికి వెళ్తున్నట్లు మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మారెడ్డి జడ్చర్ల పట్టణంలోని తన నివాసంలో టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ముస్లిం మత పెద్దల సమక్షంలో ముందుగా దైవ ప్రార్థనలు జరిపారు. అనంతరం తన తరపున అజ్మీర్ దర్గాలో చాదర్ గిలాఫ్ సమర్పించాలని అజ్మీర్ దర్గా దర్శనానికి వెళ్తున్న వారికి లక్ష్మారెడ్డి గిలాస్ అందజేశారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని అన్నారు. అజ్మీర్ దర్గాలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం రావాలని రాష్ట్ర ప్రజలతో పాటు జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని దర్గాలో ప్రార్థించాలని అజ్మీర్ వెళ్తున్న వారి ప్రయాణం సుఖ ప్రయాణం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, కౌన్సిలర్లు చైతన్య లతా, సతీష్ మహేష్, జ్యోతి, కృష్ణారెడ్డి, శ్రీశైలమ్మ, టిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఆఫీజ్ ఉర్ రహేమాన్, దానేష్, మహమూద్, పర్వాతరెడ్డి, శ్రీకాంత్, ఇంతియాజ్, కొండల్ కృష్ణారెడ్డి, నరసింహులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మురికి కాలువలో తిరుగుతున్న పందులు

## పందులు బాబోయ్ పందులు

● విచ్చలవిడిగా తిరుగుతున్న.. పట్టించుకోని అధికారులు

**మద్దూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త:** మద్దూరు మండల కేంద్రంలో ప్రతి ఒక్క కాలనీలో విచ్చలవిడిగా పందులు తిరుగుతున్న అధికారులు చూసి చూడట్లుగా వెళ్ళిపోతున్నారు. పందులకు ఎక్కడపడితే అక్కడ చనిపోవడంతో వాటిని కుక్కలు పీక్కొని తింటున్నాయి వాటి నుంచి -మిగతా4లో..

## భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

- ప్రతి చిన్న విషయానికి రోడ్డెక్కి ఆందోళనలు వద్దు
- పీయూ కృష్ణవేణి మహిళా వసతి గృహాన్ని సందర్శించిన వీసీ శ్రీనివాస్



విద్యార్థులతో మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త:** భోజనంలో నాణ్యత లోపించకూడదని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని పియు వీసీ శ్రీనివాస్ ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే వర్కర్స్ పై, కేర్ టేకర్ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ మహిళా వసతి గృహము సందర్శించి అక్కడున్న పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, చిన్న చిన్న విషయాలకు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయకూడదని హితవు పలికారు. భోజనంలో నాణ్యతలోపించకూడదని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే వర్కర్స్ పై, కేర్‌టేకర్‌లపై చర్యలు తీసుకుంటామని సూచించారు. వీసీతో పాటు రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప, ఓఎస్ డి మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డా. కృష్ణయ్య, వార్డెన్లు మాధురిమొహన్, కల్పన, స్వాతి ఉన్నారు.

## అంధకారంలో తహసీల్దార్ కార్యాలయం!

**బాలానగర్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణ వెలుగులతో ఉండాల్సి ఉండగా.. గత రెండుమూడు రోజులుగా రాత్రి వేళలో అంధకారంలో ఉంది. బాలానగర్ మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా జరుగుతుండడంతో రాత్రి వేళలో తహసిల్దార్ కార్యాలయంలో అవకతవకలు జరిగే అవకాశం ఉందని మండల ప్రజలు అనుకుంటున్నారు. ఏది ఏమైనా తాహసిల్దార్ కార్యాలయంలో, కార్యాలయ ఆవరణలో లైట్లు వెలగకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి లైట్లువేయాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.



అంధకారంలో బాలానగర్ తహసీల్దార్ కార్యాలయం

## పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే : ఎంపిడిఓ



వెల్టూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపిడిఓ మోహన్ లాల్

**ఉప్పునుంతల, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లను పక్కాగా సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మోహన్ లాల్ తెలిపారు. శనివారం మండలంలోని వెల్టూరు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీఓ మోహన్ లాల్ పరిశీలించారు. ఇందిరమ్మ సర్వేను పక్కాద్బందీగా ఎలాంటి రాజకీయాలకు తవీవ్వ కుండా అర్హులైన ప్రతి ఒక్కరినీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక యాప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ మోహన్ లాల్ తెలిపారు. సర్వే పరిశీలించిన వారిలోఎంపిడిఓ మోహన్‌లాల్‌తో పాటుపంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, గ్రామస్తులు గుద్దటిబాలరాజు, గుద్దతి రాజమోళి, ఎండి అబ్బు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్‌గా శివ



**ఉప్పునుంతల, డిసెంబరు 28 ప్రభాతవార్త:** తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్‌గా శివ భాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన అబ్రహర్ సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందడంతో అయన స్థానంలో శివఫైర్ స్టేషన్ కానిస్టేబు ల్‌గా పనిచేసి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4 ఉద్యోగం పొందిన శివ శనివారం తహసీల్దార్ ప్రమీలకు ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. దీంతో తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నట్లు తహసీల్దార్ ప్రమీల వెల్లడించారు. జూనియర్ అసిస్టెంట్‌గా నియమక పత్రం అందజేసిన వారిలో తహసీల్దార్ ప్రమీలతో పాటు సీనియర్ జూనియర్ అసిస్టెంట్ అబ్రహార్, సర్వేయర్‌షఫీ ఉల్లా, రమణమ్మ, స్వప్న, శ్రీనివాసులు, భూభారతి ఆపరేటర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు చెల్లించాలంటూ వినతి



ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న జిపి కార్మికులు

**చిన్నచింతకుంట, డిసెంబరు 28 ప్రభాతవార్త:** రెండు నెలలుగా జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని పంచాయతీ కార్మికులు శనివారం టోకెన్ సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డికి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు దేవదానం మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికులకు రెండు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించి జిపి కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో మురుగు, చెత్తను తొలగిస్తున్న క్రమంలో కార్మికులు అనారోగ్యాల పాలవుతున్నారని వీరికి ప్రభుత్వం గ్లౌజులు, బూట్లు, నూనెలు, సబ్బులు, శానిటైజర్, చెప్పులు అందించాలని ఆయన కోరారు. జిపి కార్మికులు గ్రామ ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్న మాకు జీతాలు నెలనెలా చెల్లించాలని తెలంగాణ జిపివర్కర్స్ యూనియన్ జిల్లాఅధ్యక్షులు కురుమన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న, నాయకులు కొండన్న, చంద్రన్న, జిబి కార్మికులు మోష, మిన్ని, ప్రసన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి వితరణ



విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేస్తున్న కృష్ణ బాబు

**ఆత్మకూరు డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడి విద్యార్థినీ విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు కృష్ణబాబు విద్యార్థిని విద్యార్థులకు క్రీడా సామాగ్రిని వితరణగా అందజేశారు. శనివారం రోజు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం సందర్భంగా ఎన్నారైగా పేరుందిన కృష్ణ బాబు గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులకు క్రీడల్లో రాణించాలంటే తమ వంతు సహాయంగా క్రీడా సామాగ్రిని అందజేసేందుకు ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు. అంతే కాకుండా విద్యార్థినీ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి భావి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు చదువులో ప్రోత్సాహం కల్పించేందుకు మరిన్ని చర్యలు తీసుకునే విధంగా సమాలోచనలు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ ఉపాధ్యాయ సిబ్బంది అనురాధ, గ్రామ పెద్దలు వెంకటేష్, భాస్కర్, మచ్చేందర్ గౌడ్, అశోక్ ,భూపాల్ యాదవ్ తదితరులతో పాటుగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆత్మకూరును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయండి

**ఆత్మకూరు డిసెంబరు 28 ప్రభాతవార్త:** నియోజకవర్గాల పునరువిభజనలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మూడుముక్కలుగా చేయడంతో మరిచింత నియోజకవర్గంలోని ఆత్మకూర్‌కు తీరని అన్యాయం జరిగిందనితద్వారా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో న్యాయం చేయగలిగిన వారవుతామని మొత్తం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం రోజు జిల్లా కలెక్టర్ ఆదర్శవని కలిసి విజ్ఞప్తి చేశారు. గడచిన పది సంవత్సరాలుగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటూ రెవెన్యూ డివిజన్ సాధనసమితి నాయకులు పలు దఫాలుగా పోరాటాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గత బిఆర్ఎస్ హయంలో మాజీ మంత్రి హరీష్‌రావు గాంధీ చౌరస్తా సాక్షిగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామంటూ స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ నెరవేర్చకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళనతో ఉన్నారని ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మఖ్తల్ లో జరిగిన ఎన్నికల సభలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామంటూ ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లాలోని సంస్థాన్ ఆఫీసుల కాలం నుండి ఎంతో ప్రభావం కలిగిన ఆత్మకూరు పట్టణానికి మండలాల పునర్విభజనలో కూడా తీరని అన్యాయం జరిగిందని ప్రస్తుతం ఆత్మకూరు పట్టణం చించిన విస్తరిలా తయారైన నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని గుర్తించి తక్షణమే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించవలసిందిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్లు రెండు చేతులు జోడించి వేడుకోవడం విశేషం ఎమ్మెల్యే వెంబడి ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు కొన్ని రవికాంత్ ,మోగిడి గంగాధర్ గౌడ్ ,రహమతుల్లా ,తులసిరాజు యాదవ్, నల్లగొండ శ్రీనివాసులు, పరమేష్ ,దామోదర్ ,మహేష్ తదితరులతో పాటుగా అఖిలపక్ష పార్టీలకు చెందిన నాయకులు సైతం పాల్గొన్నారు.

## న్యాయ వాదుల దీక్షకు మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు



మాట్లాడుతున్న మాజీ చైర్మన్ కుర్వ రాముడు

**గద్వాల ప్రతినిధి డిసెంబరు 28 ప్రభాతవార్త:** పైన ఉన్న దేవుడు శిక్షలు వేస్తే, కింద శిక్షలు వేసేది మాత్రం న్యాయ స్థానాలేనని బీఆర్ఎస్ నాయకుడు, సింగిల్ విండో చైర్మన్ కుర్వరాముడు శనివారం గద్వాలలో అన్నారు. మరి దేవాలయం లాంటి న్యాయస్థానాలను జనం మధ్య ఉంచకుండాఎక్కడో దూరంలో పెడతామంటే ఎలా అని రాముడు ప్రశ్నించారు. న్యాయ వాదుల దీక్షకు రాముడు మద్దతు ఇచ్చారు.

# వైభవంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి, డిసెంబరు28 ప్రభాతవార్త:** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని బిజినపల్లి, వట్టెం, పాలెం, గంగారం వైష్ణవ ఆలయాల్లో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీవెంకటేశ్వర ఆలయాల్లో వెకువ జామున స్వామి వార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిసున్నారు. నెలపాటు సుప్రభాతానికి బదులు తిరుప్పావై పఠనం చేస్తూ ధనుర్మాసం ప్రత్యేకత అర్థాన్ని విశిష్ఠతను భక్తులకు వివరిస్తున్నారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేసించే భోగి వరకు(సంక్రాంతి ముందు రోజు) ధనుర్మాసం కొనసాగుతుందని ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు తెలిపారు. ధనుర్మాసమంతా విష్ణు మూర్తికి ప్రీతికరమైనదని తెలిపారు. గోదాదేవి(ఆండాళ్) మార్గళి వ్రతం పేరుతో విష్ణు వత్రం చేపట్టి స్వామి వారిని కీర్తిస్తారని. భూ దేవి అవతారమైన ఆండాళ్‌తల్లి రచించిన దివ్య ప్రబంధమే తిరు ప్పావై అని వివరించారు. ద్రావిడభాషలో తిరు అంటే పవిత్రమైన, పావై అంటే వత్రం అని అర్థం. ఈ మాసంలో వైష్ణవ ఆలయాలను సందర్శించి, ప్రత్యేకపూజలు చేయడం మంచిదని అర్చకులు చెబుతు న్నారు. దాంతో వేకువజామునే భక్తులు ఆలయాలకు చేరుకొని, స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దీంతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్ శుక్ల. చక్రపాణి. ఆలయ సిబ్బంది బాబయ్య, వెంకటేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





ధనుర్మాసంలో భాగంగా భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయాలు

# శనైశ్చరస్వామికి తిల,తైలాభిషేకాలు

◆ పరమశివునికి రుద్రాబిషేకాలు, అర్చన పూజలు

**బిజినపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు వైభవంగా నిర్వహించారు. శని త్రయోదశి సందర్భంగా శనీశ్వర స్వామి దర్శించుకున్న ,ఆరాధించిన, విశేష పూజలు చేసిన శని గ్రహ దోష పరిహారం చెంది సత్ఫలితాలను భక్తులకు ప్రాప్తిస్తాయని భక్తుల నమ్మకం. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి పేద మంత్రోచ్చారణ మధ్య అష్టోత్తర నామాలతో భక్తులు పెద్ద సంఖ్యలో తిల తైలాభిషేక పూజలు నిర్వహించారు. ఈ మాసంలో బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం ఏంతో పుణ్య ఫలితమని అన్నారు. భక్తుల శని గ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు, జమ్మి, జిల్లేడు ఆకులతో ఈరోజుస్వామిని పూజించాలి అన్నారు. గణపతి, నందీ శ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా స్వామివారిని దర్శించే ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, ఆలయ కమిటీసభ్యులు, వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, రాజేష్, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శివాలయంలో రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు



శనైశ్చరస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

# జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

◆ టియూసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్

**మక్తల్, డిసెంబరు28 ప్రభాతవార్త:** జీపి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంతో పాటు తక్షణమే వారందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని టియుసిఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) జిల్లా అధ్యక్షులు కిరణ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త టోకెన్ సమ్మెలో భాగంగా చివరి రోజైన శనివారం మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ముందు టిఐసియు ఆధ్వర్యంలో టెంట్ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. పదవీ విరమణ బెనిఫిట్ కింద 5లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీవిరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అంతకుముందు మక్తల్ పట్టణ ప్రధాన వీధుల గుండా కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లాఅధ్యక్షులు భగవంతు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, జిల్లా నాయకులు నరేష్, కళ్యాణం రాజు, సుశాంత్, వెంకటయ్య, రాంచంద్రం, నర్సిములు గౌడ్, చంద్రప్ప, నరసింహులు లక్ష్మమ్మ, సాయప్ప, లక్ష్మయ్య నర్సింలు, మల్లేష్, అంజి, మహేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**పెబ్బేరు డిసెంబరు 28 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ నందు గ్రామ పంచాయతీ కార్యదర్శి నంద కిషోర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క సామాన్యునికి కచ్చితంగా ప్రభుత్వ పథకాలు అందాయని, అలాగే ఇళ్ళు లేని ప్రతి ఒక్క నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడుతుందని, కొంతమంది దళారుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లుమంజూరు అవుతుందని, సర్వేకు ప్రతిఒక్కరు సహకరించగలరని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం గంగాధర్ యాదవ్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జెఆశన్న, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు బి రమేష్, తోట రవికుమార్, కాంగ్రెస్ యువ నాయకులు పసుల రాజవర్ధన్, బోయ రాఘవేందర్, వెంకటేష్ బాబ్జి, అంబేద్కర్ కాలనీవాసులు ఈశ్వర్, బి శ్రీకాంత్, బిసంపత్, జెరాముడు, ధర్మరాజు, చింతకుంట రాముడు, ఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## జనవరి 3న అయ్యప్ప మహాపడి పూజ



పడిపూజ సంబంధించిన కరపత్రం విడుదల చేస్తున్న అయ్యప్ప స్వాములు

**అమరచింత డిసెంబరు 28 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో జనవరి 3న అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఇస్తున్నామని ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలిరావాలని మాకం గురుస్వామి తెలిపారు. శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీహరి హర అయ్యప్ప స్వామి దేవాలయంలో జనవరి 3న జరిగే మహా పడిపూజ కు సంబంధించిన కరపత్రాన్ని అయ్యప్ప స్వాములు విడుదల చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ, అమరచింత పట్టణంలో 31 ఏళ్ల పాటు అనావైతిగా అయ్యప్ప మహాపడిపూజ నిర్వహిస్తున్నామనిమూడవ తేదీ ఉదయం కలశం ఊరేగింపు పంచామృతం అభిషేకాలు 216 కలశాలతో అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా పాల్గొని మహాపూజను విజయవంతం చేయాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మేడం కృష్ణయ్య, కమలాకర్‌గౌడ్, క్యామభాస్కర్, రవికాంత్, శివయ్య ,మహేందర్, పురేందర్ ,తెలుగు రమేష్ ,తోకలి రమేష్ ,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## రూ.2601 ధర పలికిన ఆర్ఎస్ఆర్

**దేవరకద్ర, డిసెంబరు28ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు శనివారం రైతులు 28 కింటాళ్ళ ఆర్ఎస్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2601 ధర పలికింది. అతి తక్కువగా రూ.2469 ధర పలికింది. అలాగే 4కింటాళ్ళ హంసను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2100 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది. 16 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి కింటాల్‌కు అత్యధికంగా రూ.7250 ధర పలికింది. అతి తక్కువగా రూ.6900 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.


## 10 లీటర్ల నాటు సారా పట్టివేత

◆ వనపర్తి ఎక్సైజ్ ఎస్సై సంధ్యారాణి



**వనపర్తి క్రైమ్ డిసెంబరు 28 ప్రభాతవార్త :** సారా తయారుచేసిన, విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వనపర్తి ఎక్సైజ్ ఎస్సై సంధ్యారాణి హెచ్చరించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం వనపర్తి మండలం చిట్యాల దగ్గర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో చిట్యాల పడమటి తండా నుండి చిట్యాల గ్రామానికి 10 లీటర్ల నాటు సారాను తరలిస్తున్న కేతావత్ దీప్లా ను అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## గురుస్వాములకు ఘన సన్మానం



గజమాల ధారణలో గురుస్వాములు

**దేవరకద్ర, డిసెంబరు 28 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం గురుస్వాములకు అయ్యప్పస్వాములు గజ మాలతో ఘనంగా సన్మానించారు. అయ్యప్పభక్తులు ఇరుముడి ధారణ కార్యక్రమం సందర్భంగా అయ్యప్పస్వామి గురుస్వాములు కరణంరాజు, మున్నూరు బాల్‌రాజ్‌లను సన్మానించారు. గత కొన్నేళ్ళుగా గురు స్వాములు కరణంరాజు, మున్నూరు బాల్‌రాజ్‌లు అయ్యప్ప స్వామి మాలలు వేసి పలుపూజా కార్యక్రమాలతో పాటు ఎన్నో ఇరుముడి ధారణపూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇప్పటికి వారే పలు అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాలను నిర్వమిస్తు న్నారు. దీంతో వారిని అయ్యప్పస్వాములు వారిని సన్మానించారు. ఈ కార్య క్రమంలో అయ్యప్పస్వాములతో పాటు భక్తులు, పట్టణప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌదర్‌పల్లిలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

**దేవరకద్ర, డిసెంబరు 28 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చౌదర్‌పల్లిలో కొలువుదీరిన హజ్రత్ మదారుషా అసహాది దర్గా ఉర్సు వేడుకలు శనివారంఅంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. చౌదర్‌పల్లిలోని ఈ దర్గా నుమతసామరస్యానికి ప్రతీక నిలిచింది. ప్రతి ఏడాది గ్రామ సమీపంలోని హజ్రత్‌మదారుషా అసహాది దర్గా ఉర్సు వేడుకలను గ్రామస్థులు కులమతాలకు అతీతంగా ఐక్యమత్యంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఉర్సు వేడుకలను గ్రామస్థులు, నిర్వహకులు ప్రారంభించారు. ధూలేశ్వర భక్తబృందం, గ్రామస్థులు, భక్తుల అధ్వర్యంలో ఈ ఉర్సు వేడుకలను నిర వ్వహిస్తున్నారు. ఉర్సు ఉత్సవాలలో మొదటి రోజు గంధోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గలీఫా, పూల ఛాదర్‌లచే దర్గాపై కప్పి ప్రత్యేక ఫాతెహాలను నిర్వహించారు. అలాగే ఖవ్వాలి కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

**నేడు ఖతం ఫాతెహా..:** చౌదర్‌పల్లిలో కొలువుదీరిన హజ్రత్ మదారుషా అసహాది దర్గా ఉర్సు వేడుకలలో భాగంగా ఆదివారం దర్గాలో ఖతం ఫాతెహా, ఖరాన్ సలాం, శ్రీవారి మహాప్రసాదం, భోజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. చౌదర్‌పల్లి, హాజిలాపూర్ గ్రామాల భక్తులచేత ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి.

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కృషితోనే టీటీడీ దిగివచ్చింది

◆ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహగౌడ్

**మక్తల్, డిసెంబరు28 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల సిఫారస్ లేఖలను టీటిడీ బోర్డు పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి డా. వి.శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించినందుకే ఏపీ ప్రభుత్వం, టీటీడీ దిగివచ్చిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ అన్నారు. గత ప్రభుత్వాలు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను గౌరవించే సంప్రదాయం ఉండేదని అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తెలంగాణ ప్రజా ప్రతినిధుల, ఉన్నత అధికారుల సిఫార్సు లేఖలను తిరస్కరించడం బాధించిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తిరుమలతిరుపతి దేవస్థానం ఆవరణలోనే ప్రశ్నించడం జరిగిందన్నారు. దాని వల్లనే ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారానికి రెండుసార్లు సిఫార్సులేఖలను అనుమతిస్తూ నిర్ణయించిందన్నారు. ఈ విషయమై తెలంగాణ ప్రజల తరపున మాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## బీసీ జాగృతి సేన క్యాలెండర్ ఆవిష్కరణ

**నారాయణపేట టౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో బిసి జాగృతి సేన క్యాలెండర్ ను శనివారం బీసీ జాగృతి సేన నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు ఎడ్ల కురుమయ్య చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా నాయకులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. ఇచ్చిన హామీలను విస్మరిస్తే నేటి ప్రభుత్వానికి సైతం స్థానిక ఎన్నికలలో గుణపాఠం తప్పదు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బీసీ చైతన్య సదస్సులు నిర్వహించి బీసీలను రాజకీయంగా అణచివేస్తున్న బీసీ హక్కులను కాలరాస్తున్న అగ్రకుల రాజకీయపార్టీల రాజకీయ కుట్రను ప్రజలకు తెలియజేసి రాజకీయ చైతన్యం నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రాం, నియోజకవర్గ బిసి సేన ఉపాధ్యక్షులు గణేష్, నారాయణ, బాలప్ప, నవీన్ వెంకటేష్ , సిఐటియు జిల్లా కార్యదర్శి భగత్ రాజు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేత

**నారాయణపేట టౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** నేడు సాయంత్రం 6:00 గంటల నుండి సోమవారం సాయంత్రం 6 గం.ల వరకు మొత్తం 48 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రీన్ డివిజన్ మహబూబ్ నగర్ కార్యనిర్వాహక అభియాంత పుట్ట వెంకటరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మరికల్ నుండి నారాయణపేట పోయే దారిలో పెట్రోల్ బంక్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ రెండు ప్రదేశాలలో లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. పని పూర్తి కావడానికి సుమారు 48 గంటలు నీటి సరఫరా ఆపివేయడం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరఫరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ ఆసెంబ్లీ నియోజకర్వార్గాలలోని (దేవర్‌కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్, నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు, 2 మున్సిపాలిటీలు నీటి సరఫరా ఉండదు ప్రజలు సహకరించాలన్నారు.

## మండలం అధ్యక్షుడిగా ఎన్నికైన రాయచూరు రాజు

**కృష్ణ, డిసెంబరు 28 ప్రభాతవార్త:** జ్యోతిరావు పూలే బీసీ సంఘం కృష్ణా మండలం అధ్యక్షులుగా రాయిచూర్ రాజు, తండ్రి రాయచూర్ పాయప్ప ను నియమిస్తున్నట్టుగా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ సామాజిక వర్గం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర కమిటీ సలహా సూచనలను పాటిస్తూ, అన్ని కుల సంఘాల ప్రముఖులను సంప్రదించి, జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని అందులో పేర్కొంది. ఈ సందర్భంగా శనివారం కృష్ణ మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే గ్రామస్థాయిఎలక్షన్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశం కల్పించాలని, రిజర్వేషన్ శాతం పెంచాలని, దీనిపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఒకసారిఆలోచన చేయాలని, అన్ని పార్టీల నాయకులు రిజర్వేషన్ల కోసంపోరాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈసారి శ్రవణ్ కుమార్, గడిపేటి అంజప్ప, చెవిటోళ్ల సురేష్, పంతికి వెంకటేష్, ఎండి నజీర్, పి వెంకటేష్, వి. రాజు, వై. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**మద్దూర్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను నారాయణపేట డిఎస్పి లింగయ్య శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే వారిచ్చిన ఫిర్యాదు పై స్పందించాలని పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఆయన తెలియజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని ఫైళ్లను తనిఖీ చేశారు. మండల పరిధిలోనిఆయా గ్రామాలలో సీసీ కెమెరాలుఏర్పాటు చేసుకునేలా గ్రామస్తులకు తెలియజేయాలని ఆయన పోలీస్ సిబ్బందికి తెలిపారు. ఆయా గ్రామాల్లో రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

## పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి


ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి


ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి

**జడ్చర్ల, డిసెంబరు 28 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని హజ్రత్ ఖాజా అబ్దుల్లా చిస్తి యాభా దర్గా ఉర్సు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చర్లపల్లి రోడ్డు తాజ్ మస్జిద్ ఉర్సు ఉత్సవాలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. అదేవిధంగా జడ్చర్లలోని నసురుల్లా బాద్ రోడ్డు సమీపంలో ఉన్న తాజ్ మసీదు వద్ద జరిగే హజ్రత్ అబ్దుల్లాబీన్ సిద్ధి(యబా) రహమతుల్లా హిఅలై దర్గా మరియు యాభ దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాలకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనను నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండేలా ప్రార్థించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ట్రైన్ కలెక్టర్


ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్

**మద్దూర్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** మద్దూరు మండల పరిధిలోని పల్లెల గ్రామంలో శనివారం ట్రైనీ కలెక్టర్ గరిమనరుల ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ సర్వేను నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రతి ఇంటికి తిరిగి పకడ్బందీగా వివరాలు సేకరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల ఎంపీడీవో నరసింహారెడ్డి తదితర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పియుకు వచ్చే నెల నాక్ టీం

## ■ వీసీ ఆచార్య జి. ఎన్.శ్రీనివాస్


మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు28 ప్రభాతవార్త:** కొత్త యేడాది జనవరి 23,24,25 తేదీలలో పీయూ క్యాంపస్ తో పాటు పీజీ సెంటర్ లలో న్యాక్ టీం సందర్శించనున్నట్లు విశ్వ విద్యాలయ ఉపకులపతి శ్రీనివాస్ తెలిపారు. పీ యూ క్యాంపస్ లో ఫార్మసీ ఆడిటోరియంలో వివిధ కాలేజీల ప్రిన్సిపాల్‌లతో, క్రైటీరియా కోఆర్డినేటర్‌లతో, లైబ్రరీ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్‌లతో రిజిస్ట్రార్‌తో వీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అంతకుముందు ఏ డేటా అయితే అప్లోడ్ చేశారో, దానికి అవసరమైన డాక్యుమెంట్స్ సిద్దంగా ఉంచుకోవాలన్నారు. మౌలిక సదుపాయాలకోసం ప్రతిపాదనలు పంపాలని, నాక్ టీం కోసం కమిటీలు వేస్తామని, అందరి సమిష్టి కృషితో మంచి గ్రేడ్ తెచ్చుకుంటే కేంద్ర ప్రభుత్వ నిధులు వస్తాయని, తద్వారా యూనివర్సిటీ లో మరిన్ని కొత్త కోర్స్ లు ప్రవేశపెట్టవచ్చునని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప మాట్లాడుతూ న్యాక్ టీం వస్తున్నందున అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత సెలవుపై వెళ్ళకూడదని, విభాగాలలో అందుబాటులో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఓఎస్ డి మధుసూదన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాప్రవీణ, పరీక్షలనియంత్రణ అధికారి డా. రాజ్ కుమార్, జేడీ డా.అంకం భాస్కర్, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్‌లు డా.చంద్రకిరణ్, డా. బషీర్ అహ్మద్, డా.వెంకట్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. కృష్ణయ్య , విభాగధిపతులు డా. కుమారస్వామి, డా. పర్వతాలు, డా.శ్రీధర్‌రెడ్డి, డా.జిమ్మీ కార్టన్, అధ్యాపకులు డావిజయలక్ష్మి, డా. అర్జున్‌కుమార్, డా. భూమయ్య, సురేష్, పీఆర్ఓ డా. రవికుమార్ తదితరులు

# భూమి లేని పేదలకు రూ.12 వేలు వెంటనే ఇవ్వాలి

## ■ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్

**నారాయణపేట టౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** భూమిలేని పేదలకు రూ. 12 వేలు ఇచ్చిన హామీ మేరకు వెంటనే అందించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తోబాటు బలరాం, కాశప్పతో పాటు పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి12,000 ఇస్తామనిఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి భూమి లేని పేదలను గుర్తించి వారికి 12 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం దాటిన నిరుపేదలకు 12,000 రూపాయలు అమలు చేయలేదని అన్నారు. రెండుమూడు రోజుల్లో ఇస్తామని చెప్పిన ప్రభుత్వం లబ్ధిదారులను ఏ రకంగా గుర్తించారో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే గ్రామసభలు ఏర్పాటు చేసి సంక్రాంతిలోపు కులీల అకౌంట్లోడబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆంజనేయులు, హన్మంతు, కృష్ణయ్య, సాయిలు, మహేష్, అశోక్, ఆరీఫ్, వెంకటప్ప, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

**బాలానగర్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** బాలానగర్ మండలంలోని పెద్దరేవల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంకును శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. బాలానగర్ మండలం పెద్దరేవల్లి గ్రామానికి చెందిన పెట్రోల్ బంక్ యజమాని బైరమోని స్వామిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టించి పనిచేస్తూ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాదు వెంకటరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, హరిసింగ్, వెంకట్‌నాయక్, ఓబిసి మండల అధ్యక్షులు యాదయ్య, కురువ శీను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిజమైన అర్హులకే లబ్ధి చేకూరాలి

## ■ నారాయణపేట పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మక్తల్, డిసెంబరు28 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి చేకూరాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మక్తల్ మండలంలోని సోమేశ్వర బండలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శనివారం సాయంత్రం ఆమె ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. నూటికి నూరు శాతం అర్హులైన పేదలకు ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇండ్ల సర్వేను అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. అన్ని విధాల అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తామని, మధ్య దళారుల ప్రమేయం ఏమాత్రం ఉండదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి నర్సప్ప, సిబ్బంది పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పర్యవేక్షించిన కలెక్టర్

**నారాయణపేట టౌన్, డిసెంబరు28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం నారాయణపేట మండలంలోని లింగంపల్లి, కొల్లంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఇళ్ళ సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సర్వేకు సర్వర్ సమస్య ఉంటుందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగ, ఆఫ్ లైన్‌లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసుకొని తర్వాత ఆన్‌లైన్ చేసుకోవాలని ఆమె సూచించారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో సర్వే మందకొడిగా సాగుతుందని, సర్వే నువ్వు వేగిరం చేసి నెలాఖరులోపు సర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


ఈవీఎం గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట టౌన్, డిసెంబరు28 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ఈవీఎం గోదామును శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అంతకుముందు ఈవీఎం గోదామును అన్నిరాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు తెరవగా ఈవీఎం గోదాముకు వచ్చిన కలెక్టర్ గోదాంలో గల బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్స్ బాక్సులను పరిశీలించారు. గోదాంలో సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా ? లేదా అని, అలాగే అగ్ని ప్రమాద నివారణ యంత్రాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని కలెక్టర్ అడిగారు. మొత్తం 13 కెమెరాల నిఘాలో గోదాం ఉందని, ఫైర్ సేఫ్టీ కూడా ఉందని ఆర్డీవో రామచంద్రనాయక్ కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవో, వివిధ రాజకీయ పార్టీలనాయకుల సమక్షంలోనే అధికారులు మళ్ళీ ఈవీఎం గోదాముకు తాళం వేసి సీజ్ చేశారు.

# పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి

**గద్వాల డిసెంబరు28 ప్రభాతవార్త:** 104ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని 104 ఉద్యోగుల సంఘం సీఐటీయూ అనుబంధం జిల్లా అధ్యక్షుడు బీచుపల్లి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖలోపని చేస్తున్న 104 ఉద్యోగులకు 2024 అక్టోబర్ వరకు ఆరు నెలల వేతనాలు ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. వేతనాల బకాయిలపై గత కొన్ని నెలలుగా చేసిన ఆందోళన ఫలితంగా డిసెంబర్ 4వ తేదీన జీఓ ఆర్టీ నెంబర్ 706 విడుదల చేస్తూ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని అన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన, ఇప్పటివరకు 104 ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అన్ని రకాల ఆరోగ్య సదుపాయాలు అందిస్తున్నప్పటికీ, 104 ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆరు నెలల నుండి వేతనాలు అందకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. తాము పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మమ్మల్నిగుర్తించకుండా వేతనాల ఇవ్వకుండా వేధించడం సరైనది కాదన్నారు. వేతనాలు లేక తాము ఇబ్బంది పడుతుంటే అధికార యంత్రాంగం అదనపు పని బారాలు మోపుతూ, ఈరోజు రేపు అంటూ కాలయాపన చేస్తూ వేతనాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 104 ఉద్యోగులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో ఉన్న కాలేజీలో ఇన్సిట్యూట్ లోకి సర్దుబాటు చేస్తామని, ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇప్పటివరకు అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయలేదని, దీనివల్ల ఉద్యోగ భద్రత లేక తాము తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎంఈ పరిధిలోని కాలేజీలో హాస్పిటల్స్‌లో సొంత జిల్లాల పరిధిలోకి 104 ఉద్యోగులందరినీ బదిలీ చేయాల్సిందిగా గతంలో పోరాటంచేయగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, కానీ ఆ దిశగా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఒకవైపు చేసిన పనికి వేతనాలు అందక, మరొకవైపు ఉద్యోగ భద్రత లేక 104 ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 12 కోట్ల56లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, 104 ఉద్యోగుల సంఘం జిల్లాకార్యదర్శి అతిక్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి చందు, సహాయ కార్యదర్శులు నాగన్న, శేఖర్, నరసింహ, చాంద్ భాషా బాలచంద్రుడు, రవి ఆంజనేయులు, నారాయణ, శ్రీహరి, మణికంత తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న 104 ఉద్యోగ సంఘం నాయకులు బీచుపల్లి, అతీక్, చాంద్ బాషా

# బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ■ డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ ■ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు


**వనపర్తి టౌన్ డిసెంబరు28 ప్రభాతవార్త:** సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళాసాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి లో భాగంగా శనివారం కొత్తకోట మండలం అమడబాకుల కస్తూరిబా గాంధీ పాఠశాలలో అదే విధంగా సంకిరెడ్డిపల్లి గ్రామంలోని మైనార్టీ గురుకుల ఇంటర్మీడియట్ విద్యార్థులకు భేటీ బచావో భేటీ పడావో, మహిళా చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారిక కేంద్రంసిబ్బంది హాజరై మాట్లాడారు. విద్యార్థులకు బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలలపై జరిగే లైంగిక వేధింపులు, చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియాలో వాట్సాప్ ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ద్వారా చాలామంది సైబర్ నేరగాళ్లు ఫోన్లకు వివిధ లింకులు పంపించి అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను కాజేస్తారని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాంటి సమయంలోనే విద్యార్థులు సంఘటన జరిగిన వెంబడి1930 నెంబర్‌కి కాల్ చేయడం వల్ల సైబర్ నేరాలు నుండి రక్షించబడుతుందని అన్నారు. పోక్సో చట్టం పైన విద్యార్థులు అమ్మాయిలకు ఇబ్బందుల గురి చేసినట్లయితే చట్టంప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని చెప్పారు. అలాగే టోల్‌ఫ్రీ నెంబర్స్1098,100,181,14567,1930 తదితర టోల్‌ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ, జెండర్‌స్పెషలిస్ట్ శ్రీవాణి, మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ సాయిలీల, కొత్తకోట ఎంఈఓ కృష్ణయ్య, కేజీబీవీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థుకు అవగాహన చేస్తున్న మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది

# ఉపాధిలో పారదర్శకంగా పనులు చేపట్టాలి

## ■ అడిషనల్ డిఆర్‌డిఓ ముసాయిదా బేగం

**చిన్న చింతకుంట, డిసెంబరు28 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులను అందించేందుకు మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం ఎంతో దోహదపడుతుందని అలాంటి ఉపాధి పథకంలో పారదర్శకంగా పనులు చేపట్టాలని అడిషనల్ డిఆర్‌డిఓ ముసాయిదా బేగం తెలిపారు. శనివారం మండల పరిషత్ ఆవరణలో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతి పనికి సంబంధించిన మస్టర్‌లో పనిప్రదేశం, కూలీలపేర్లు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా టెక్నికల్ అసిస్టెంట్లు పని ప్రదేశం వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆమె సూచించారు. ఎక్కడ అవకతవకలు జరగకుండా పనులు చేయాలని కొన్ని చోట్ల అవకతవకలు జరిగినట్లుకనిపిస్తుందని అవకతవకలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటూ రికవరీ చేస్తామని ఆమె తెలిపారు. వారం రోజులపాటు గ్రామాలలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. దాంట్లో ప్రజా వేదికలో ప్రతి పనికి సంబంధించిన నివేదిక ఆధారంగా ఆయా గ్రామాలలో 32 వేల వరకు అవకతవకలు జరిగాయని వాటిని రికవరీ చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీపాద, ఎఫ్ఎం హేమలత, అంబుడ్స్మెంట్ సంతోష్ కుమార్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఏపీవో నవీన్ కుమార్, సూపరింటెండెంట్ విజయ్ కుమార్, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


సామాజిక ప్రజా వేదికలో పాల్గొన్న అధికారులు

## మాదిగ ఉద్యోగ సంఘం ఆడహక్ కమిటీ ఎన్నిక

**కొల్లాపూర్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పట్టణ కేంద్రంలో మాదిగ ఎంప్లాయిస్ పేడరేషన్ భవనంలో మాదిగ ఎంప్లాయిస్ పేడరేషన్ జిల్లా కన్వీనర్ దేవరపాగ ప్రభాకర్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా కారంగి నరసింహ నియమితులయ్యారు. ఎన్నిక అనంతరం కారంగి నరసింహ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ప్రతి మాదిగ ఉద్యోగస్తులు జాతి, ఆత్మగౌరవ పోరాటాలకు సహకరించాలని అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణ ఆమోదం కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని అన్నారు. మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బాధ్యతగా జాతి కోసంతాను నిత్యం పనిచేస్తానని తెలిపారు. జిల్లా కమిటీకి తాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్లు ఎల్ల పోగు లక్ష్మయ్య, కేశంపేట లక్ష్మయ్య, మనోజ్‌కుమార్, సుధాపాక వెంకటయ్య, కార్యవర్గ సభ్యులు వీరపాగ చంద్రశేఖర్, ఎల్ల పోగు స్వామి, ఎం.రాముడు ఎస్. రవీందర్, కిషోర్, నాగరాజు, వెంకటేష్, వినయ్, ఈశ్వర్, బి.వెంకటేష్, బాలకృష్ణ, చారకొండబాబు, తదితరులు పాల్గొన్నారు.


నూతన అడహక్ కమిటీ సభ్యుల ఎన్నిక దృశ్యం

# క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## ● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


క్రీడాకారుడు అర్జున్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, డిసెంబరు 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నగరగడ్డ తాండాకు చెందిన అర్జున్ మురళి కరాటేలో 68వ ఆల్ ఇండియా నేషనల్ స్కూల్ గేమ్స్ 2024-25లో పాల్గొని రజత పథకం సాధించిన సందర్భంగా శనివారం హైదరాబాదులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పథకం సాధించినక్రీడాకారుడిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో రాణించాలని, ప్రభుత్వ పరంగా అన్ని విధాలు అండగా ఉంటామని తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా

## ● కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో వెంకటయ్యశుక్రవారం రాత్రి ప్రమాదానికి గురై చనిపోయారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం షంషీర్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన భార్య 40వ రోజు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులువిజయ్‌గౌడ్, కార్మికనాయకులు సూర్య ప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీగోవర్ధన్, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, నాయకులు మనోహర్‌రెడ్డి, చిన్న, డొక్కా లింగమయ్య, వట్టేపు కిషోర్, పెరుమల్ల విజయ్ గ్రామస్తులు ఉన్నారు

# జాయింట్ సెక్రటరీకి ఘన సన్మానం


జాయింట్ సెక్రటరీని సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు28 ప్రభాతవార్త:** వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ 2025వ సంవత్సరానికి డైమండ్ స్టార్ కేజీఎఫ్ కల్వ హరికృష్ణను వాసవిక్లబ్ కేసిజిఎఫ్ కల్వకుర్తి పూర్వ అధ్యక్షులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కేసిజిఎఫ్ పూర్వ అధ్యక్షులు జూలూరు రమేష్‌బాబు, కలిమిచర్ల రమేష్, ఇరివెంటి రమేష్, శివ జగదీశ్వర్, గుగ్గిళ్ళ శంకర్, దాచేపల్లి మనోహర్, నీలలింగం, కలిమిచర్ల గోపాల్, మాచిపెద్ది అశోక్ కుమార్, చిదిరే శ్రీనివాసులు, నూతన అధ్యక్షుడు బాదం రాఘవేందర్ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ వితరణ



**ఊర్కొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త:** కల్వకుర్తి వాసవి క్లబ్ కేసిజిఎఫ్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉరుకొండ మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో అయ్యప్ప దేవాలయానికి వాటర్ ట్యాంక్ వితరణ చేసినట్లు అధ్యక్షుడు చిదిరె శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ దాత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వహరికృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, జిల్లా అధికారి కలిమిచర్ల గోపాల్, వైస్ ప్రెసిడెంట్ బాదం రాఘవేందర్, అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు నివాళులు


మన్మోహన్‌సింగ్ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నివాసంలో మన్మోహన్‌సింగ్ పార్థివదేహానికి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయామన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

**వెల్దండ, డిసెంబరు 28 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన మొక్తాల రమేష్ తన వంతు సహాయంగా శనివారం రూ.10వేలను బాధితుడికి అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో శానమోని కృష్ణయ్య, ఎండి బాబా గోరటి కృష్ణ, మహేష్ ముదిరాజు తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో డిజిటల్ విద్య

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం రాబోయే రోజుల్లో రాష్ట్రం లోని అన్ని జిల్లాల పాఠశాలలకు ఆదర్శం, మార్గదర్శకం అవుతుందని అన్నారు. నియోజకవర్గం లో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ఇచ్చిన ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని మన పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు డిజిటల్ కంటెంట్‌తో విద్యాబోధన చేయాలని దాని ద్వారా విద్యార్థులందరికీ కూడా సులభంగా అర్థమవుతుందని తెలియజేశారు. మానిటరింగ్ సందర్భంలో ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని వినియోగించే విధానాన్ని పరిశీలిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, సిఎంఒ బాలు యాదవ్, ఎఎంఒ దుంకుడు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బాసిత్ ఉపాధ్యాయులు ఫసియొద్దిన్ సాయిబాబా మంత్ర నిపుణులు మురళి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నిరీక్షణ

(మొదటి పేజీ తరువాయి)



ఎండిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రైతుల నిరసన

ఎదురు చూస్తున్నారు. దీంతో విసిగి వేసారి నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు ఐకెపి సెంటర్‌కు వెళ్లడానికి సిద్ధం అయ్యారు. అక్కడ సైతం అధికారుల నిర్లక్ష్యంతోరెంటికి చెడిన రేవడిలా రైతులు లబోదిబోమంటున్నారు. ఏది ఏమైనా అధికారులు, నాయకుల పర్యవేక్షణ నిర్లక్ష్యంతో రైతులను పట్టించుకోవడం లేదు. ప్రజాప్రభుత్వం అంటూ..చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు కొనుగోలు కేంద్రాలలో రైతులను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని వివిధ గ్రామాలకు చెందిన రైతులు వాపోయారు.

# పందులు బాబోయ్ పందులు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే దుర్వాసన వలన ఆయా కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పందులను పెంచుతున్న ఒక వ్యక్తి అతను ఇష్టానుసారంగా ఎక్కడి నుంచో పందులను తీసుకువచ్చి మద్దూర్లో వదిలి పెట్టడం వలన అవి పెరిగి పెద్దగా అయిన తర్వాత అమ్ముకుంటున్నారని విమర్శలు వినబడుతున్నాయి. పందుల నుంచి ప్రజలకు రోగాలు వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయని అధికారులు మాత్రం ఆ పందుల యజమానిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నిషేధిత అలివి వల పట్టివేత

## ఇద్దరిపై కేసు నమోదు : ఎస్సై జగన్మోహన్



**చిన్నంబావి, డిసెంబరు 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో కృష్ణానది తీర ప్రాంతంలో అలవి వల వేట కొనసాగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి స్థానిక ఎస్సై జగన్మోహన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించగా, అలివి వలను పట్టుకోవడం జరిగింది. నిషేధిత అలవి వలతో చేపలను వేటాడడం చట్టరీత్యా నేరమని ఎస్సై అన్నారు. అలవి వలపై నిర్వహించిన దాడుల్లో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందనీ, ఎస్సై జగన్మోహన్ తెలిపారు. వెల్టూరు గ్రామానికి చెందిన పల్లె శివ, జాలర్లు కోటేశ్వరరావు పై కేసు నమోదు చేయడం జరిగింది. కృష్ణ నది తీరంలో ఎవరైనా నిషేధిత అలివి వలతో చేపల వేట కొనసాగిస్తే, కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్మోహన్ జాలర్లకు హెచ్చరికలు జారీ చేశారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

- పార్కు తరలిస్తే రాస్తారోకో ధర్నాలు చేపడతాం
- శిలాఫలకం ఎదుట గ్రామస్తుల నిరసన



**ఖిల్లాఘణపురం డిసెంబరు28 ప్రభాతవార్త:** కలెక్టర్ ఆదేశించిన అధికారులు పట్టించుకోవడంలేదని మల్కిమియన్ పల్లి గ్రామస్తులు శనివారం శిలాఫలక ముందు నిరసన వ్యక్తం చేశారు. నాలుగు రోజుల క్రితం అధికారులకు తెలువకుండా అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు పార్కులు తొలగించేందుకు ఈ పని ప్రయత్నం చేశారు. ఏకంగా జెసిబిని తీసుకువచ్చి చెట్లను పీకి వేశారు. సమాచారం కలెక్టర్ దృష్టికి తీసుకోవడంతో వెంటనే స్పందించిన కలెక్టరు ఎంపీడీఓ వెంకటాచారని పంపించి పనులు ఆపివేశారు. సదరు నాయకులు వినకపోవడంతో కలెక్టర్ ఆదేశాల ప్రకాశం కేసులు నమోదు చేయాల్సి వస్తుందని చెప్పడంతో చేసేది లేక అక్కడి నుండి వెళ్ళిపోయారు. రెండు రోజుల్లో మండలంలో ఎమ్మెల్యే పర్యటిస్తున్నట్టు తెలిసింది. ఎమ్మెల్యే చేత శంకుస్థాపన చేస్తే ఎలాంటి అడ్డంకులు ఉండమని అధికార పార్టీ నాయకులు ఆలోచించినట్లు తెలుస్తోంది పార్కును తొలగించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టడానికి పూనుకున్న గ్రామస్తులం అందరం కలిసి అడ్డుకుంటామని ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని అవసరమైతే మండలం నుంచి జిల్లా కేంద్రం వరకు పాదయాత్రగా వెళ్తామని. తెలిపారు. ఎమ్మెల్యే నేహా రెడ్డి జిల్లా అధికారులు కల్పించుకుని గ్రామంలో విచారణ చేసి, అధికార పార్టీ నాయకుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ స్థలాలలో గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని కోరుతున్నారు.

**అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న నాయకులు..**మండలంలో ఓ నాయకుడు అన్ని శాఖల అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోందని పలుగ్రామాలకు చెందిన అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ లకు చెందిన నాయకులు అనుకుంటున్నారు. గత ఏడాదికాలంగా మండలంలో జరుగుతున్న సంఘటనలు దీనిని రుజువు చేస్తున్నాయన్నారు. పలు గ్రామాలకు చెందినటిఆర్ఎస్ నాయకులపైపోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ ఒకరిద్దరూ నాయకుల వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తుందని ఎమ్మెల్యే మండలం పై దృష్టి సారించి నిజా నిజాలు తెలుసుకుని గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజలకు సేవ చేసే నాయకులను ప్రోత్సహించాలని పలు గ్రామాలకు చెందిన నాయకులు కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ గురువుకు డాక్టరేట్ అవార్డు

**ధన్వాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త :** డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి ఆధ్యాత్మిక విశ్లేషతను గుర్తించి శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామికి తమిళనాడు హోసూరులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వాళ్ళు గురువుగారికి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ధర్మం పట్ల తాను చేయాల్సిన కార్యక్రమాలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పుకొచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సంస్థ వారు మాట్లాడుతూ ధర్మం పట్ల గురువుగారి కృషి గురువుగారి శ్రమ ఆలోచన తీరును కొనియాడారు. ఇలాగే అనేక కార్యక్రమాలు చేస్తూ ఇంకా అత్యుత్తమ బహుమతులు పురస్కారాలు అందుకోవాలని తెలిపారు. గురువుకు డాక్టరేట్ ఇవ్వడం పట్ల అంబాత్రాయ క్షేత్ర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్త బృందం ఆనందం వ్యక్తపరిచారు.




డాక్టరేట్ అవార్డు అందుకుంటున్న దృశ్యం

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త :** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు సీసెక్షన్,పోలీసుశాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్‌గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించ డంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని సి సెక్షన్ సిబ్బందిని కలెక్టర్ ప్రశ్నించారు. బడ్జెట్ రాలేదని, ప్రతిపాదనలు పంపించడం జరిగిందని సిసెక్షన్ అధికారి తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లింపుపై సిబ్బంది దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతీ మూడు నెలలకోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలన్నారు. సమావేశంలో డిఎస్‌పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల వారిగా నమోదైన ఎస్సీ,ఎస్టీ కేసుల నమోదు, వివిధ స్థాయిల్లో ఉన్న కేసుల వివరాలను వెల్లడించారు. 2022 లో 7పెండింగ్ కేసులు ఉన్నాయని, 2023 లో 8 పెండింగ్ కేసులకు సంబంధించినష్టపరిహారం అందలేదని డిఎస్పి తెలపగా, కేసు నమోదు అయిన వెంటనే బాధితుల అకౌంటు డీటెయిల్స్ ఇవ్వాలని సి సెక్షన్ అధికారిని డిఎస్పీ కోరారు. ఇక 2024 లో మొత్తం 30 కేసులు ఎఫైర్ అయ్యాయని, వివిధ దశలలో ఉన్నాయనిడీఎస్పీ వివరించారు. ఆయా కేసుల్లో బాధితులకు నష్టపరిహారం బడ్జెట్ లేని కారణంగానే చెల్లించలేదని సి సెక్షన్ అధికారిని కలెక్టర్ కు వివరించారు. బాధితులకు ఇచ్చే నష్టపరిహారం విషయంలో ఇతర జిల్లాల అధికారులు ఎలాంటి నిబంధనలుపాటిస్తున్నారో తెలుసుకొని వాటినే అనుసరించాలని పోలీసు శాఖ, సీసెక్షన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. అయితే 2016లో నమోదైన ఓ కేసు నాలుగు నెలల క్రితం కంజెమ్షన్ అయిందని, కానీ అప్పట్లో నారాయణపేట జిల్లా ఏర్పాటు కాలేదని, మహబూబ్‌నగర్ జిల్లా నుంచే నష్టపరిహారం అందజేయాల్సి ఉంటుందేమోనని డిఎస్పి లింగయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. సివిల్ రైట్స్ పై గ్రామాలలో అవగాహన సదస్సులు చేస్తున్నారా లేదా అని కలెక్టర్ అడగడంతో కొటేషన్ పద్ధతిలో అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సమావేశంలో దళిత సంఘం నాయకుడు మాట్లాడుతూ 1994లో జిల్లా కేంద్రం సమీపంలోని ఎర్రగుట్ట వద్ద దళితులకు ఇచ్చిన భూమి పట్టాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ విషయం గత సమావేశంలో కూడా దృష్టికి తీసుకువచ్చారని వాటి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలనికలెక్టర్ ఆర్డిఓ,తహసిలార్‌కు సూచించారు. మరో దళిత సంఘం నాయకుడు కిష్ట్యా నాయక్ మాట్లాడుతూ నారాయణపేట మండలంలోని పలు గిరిజన తండాలకు కలిపి ఒకే మిషన్ భగీరథ ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేయడం వల్ల తండాలలో నీటిసమస్య తలెత్తిందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ మిషన్ భగీరథ ఈఈ కి తెలిపి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణం చేపట్టని కారణంగా నిధులు వెనక్కి వెళ్ళిపోయాయని కిష్ట్యా నాయక్ తెలపడంతో, పరిశీలించాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లాకేంద్రానికి సమీపంలోనిగిరిజన తండాలలో బాల్యవివాహాలు జరుగుతున్నాయని కిష్ట్యా నాయక్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కలెక్టర్ తండాలలో బాల్యవివాహాలను అరికట్టేందుకు తగినచర్యలు తీసుకోవాలని, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బిడబ్ల్యుఓ జయను ఆదేశించారు. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీచేయాలని దళిత సంఘం నాయకులు సమావేశంలో కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ బేన్‌షాలం, ఆర్డీవో రామచంద్రనాయక్, సాంఘిక సంక్షేమ అధికారి ఉమాపతి, జిల్లా వైద్యాధిక శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎంఎ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 28 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సినఅన్ని రకాల సౌకర్యాలను అందిస్తున్నామని, కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసేలా చూడాలని చెప్పారు. పీహెచ్‌సిలలో ప్రసవాల సంఖ్య పెరగక పోవడానికి గల కారణాలు ఏంటని ఆరా తీశారు. వచ్చే నెల నుంచి పీహెచ్‌సిలలో ప్రసవాల సంఖ్య పదికి తగ్గొద్దని చెప్పారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్ఎంపీలు అందరితో సమావేశం నిర్వహించాలని,వారు ఇవ్వాల్సిన సేవలు ఏంటి, వారు ఏ రకమైన సేవలు అందిస్తున్నారు అనేఅంశంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో, ఆర్ఎంపీల వద్ద ప్రెగ్నెన్సీ కేసులు ఎన్ని నమోదు అవుతున్నాయి అనే విషయాలను తెప్పించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని డిఎంహెచ్‌ఓకు సూచించారు. అదేవిధంగా జనవరి లోపు అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ శ్రీనివాసులు, సాయినాథ్ రెడ్డి, పిఓలు ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు సముదాయాన్ని పిజెపి క్యాంప్‌లోనే నిర్మించాలి

## మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాముడు



దీక్షలో కూర్చున్న టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పుల్లయ్య, మల్లికార్జున్,పలువురు న్యాయవాదులు

**అయిజ డిసెంబరు 28 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే జిల్లా కోర్టు సముదాయాన్నిపిజెపి క్యాంప్ లోనే నిర్మించాలని మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గత 11 రోజులుగా జిల్లా కోర్టు సముదాయాన్ని బిజెపి క్యాంప్‌లో నిర్మించాలని న్యాయవాదులు నిర్వహిస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా శనివారం అయిజ మండలం నుండి తన అనుచర గలంతో బయలుదేరి వారు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా కోర్టు సముదాయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని కొందరు అనుచిత ఆలోచనతో జిల్లా కేంద్రానికి దూరంలో జిల్లా కోర్టు సముదాయాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని ఈ విషయాన్ని గమనించి అధికారులు ప్రజాప్రతినిధులు కోర్టు సముదాయాన్ని పిజెపి కాంపులోనే ఏర్పాటు చేయాలని తెలిపారు కార్యక్రమంలో బింగి దొడ్డి మాజీ ఎంపిటిసి చిన్న రాముడు ,వేణు సోంపురం మాజీ సర్పంచ్ నర్సోజి ,ఉరుకుంద, సురేష్, మరియు తదితరులు పాల్గొన్నారు. అలాగే దీక్షలో కూర్చున్న వారిలో టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పుల్లయ్య మల్లికార్జున్ , పలువురు న్యాయవాదులు,తదితరులు ఉన్నారు.

# సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా అధ్యక్షులుగా ఆశయ్య, కార్యదర్శిగా భాస్కర్



**వనపర్తి టౌన్ డిసెంబరు 28 ప్రభాతవార్త:** సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికికృషి చేస్తానని టీఎన్జీవోస్ యూనియన్ వనపర్తిజిల్లాసెక్రటరీ.రాజు,సర్వేశాఖ జోగులాంబ జోన్‌ఎలక్షన్ ఆఫీసర్ రాఘవేందర్‌లుఅన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ సర్వే ల్యాండ్‌రికార్డ్ జిల్లా నూతన కార్యవర్గఎన్నికలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ యూనియన్ వనపర్తి జిల్లా సెక్రటరీ రాజు, సర్వే శాఖ జోగులాంబ జోన్ ఎలక్షన్ ఆఫీసర్ రాఘవేందర్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు ప్రతి ఒక్కరు టీఎన్జీవోస్ పిలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంఘం బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

**సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా నూతన కార్యవర్గం:** తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ జిల్లా అధ్యక్షులుగా ఆశయ్య, కార్యదర్శిగా జి.భాస్కర్, కోశాధికారిగా నవీన్, అసోసియేట్ ఉపాధ్యక్షులుగా అంజనేయులు, సహాయక అధ్యక్షులు వెంకటలక్ష్మి, చరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆనంద్ కుమార్, జాయింట్ కార్యదర్శిగా సత్యనారాయణ, జి వికాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వసంత, వీణ రాణి, ప్రచార కార్యదర్శిగా మన్యం కొండ, కార్యవర్గ సభ్యులుగా స్వాతి, బి శివయ్య, ఎండి సలీం పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూత్పూర్‌లో ఫ్యూచర్ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



భూత్పూర్‌లో ఫ్యూచర్ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,డిసెంబరు 28,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్స్‌లో చిన్నారులకు క్రికెట్‌లో శిక్షణనిచ్చే ఫ్యూచర్ క్రికెట్ మ్యాచ్‌ను శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్ రెడ్డి(జీఎంఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడు తూ స్వచ్ఛందంగా యువకులు చిన్నారులకు క్రికెట్‌లో శిక్షణనివ్వడం హర్షింపతగ్గదని పేర్కొన్నారు. చిన్నారులు,యువకులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ కొంత సేపు క్రికెట్ ఆడి వారికి ఉత్సాహం కల్గించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌లతో పాటు నాయకులు బోరింగ్ నర్సింహులు,గోవర్ధన్‌గౌడ్,గడ్డం ఎల్లప్ప, పవన కుమార్,శివరాములు, సాయి,బజార్ పరుశురాం, వంశిమోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి,మాసగౌడ్,దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, తమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,డిసెంబరు 28,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామ బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మద్ది రాఘవేందర్, నాయకుడు రాజేష్ శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే తాటిపర్తి గ్రామానికి వచ్చిన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిటీసీ పుల్లయ్య ఆధ్వర్యంలో రాఘవేందర్,రాజేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే జీఎంఆర్ పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డిని సన్మానించిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



ఎమ్మెల్యేని సన్మానం చేస్తున్న రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు

**గద్వాల డిసెంబరు 28 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్తపల్లి ఆంజనేయులు కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరంఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి, కార్యవర్గ సభ్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు ఎస్‌విఆర్ రాజు, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో గ్రీన్ బోర్డుకు విరాళం



పాఠశాలలో గ్రీన్ బోర్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**కొత్తకోట డిసెంబరు 28 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం రామానంతపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రెండు గ్రీన్ బోర్డులకు గ్రామ నివాసి తెలంగాణ ఉద్యమ కారుడు టీజీ మహేష్ ముదిరాజ్ 5 వేలు విరాళం అందజేశారు. గ్రామానికి నాకు చేతనైన సాయం చేసే అవకాశం ఆ దేవుడు కల్పించినందుకు సంతోషంగా ఉందని మహేష్‌అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ గౌడ్, పెద్ది మహేష్, కొత్త కాపు మహేశ్వర్ రెడ్డి, ఏషమొని రాములు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వార్డు కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



**భూత్పూర్,డిసెంబరు 28.ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లోని మాజీ ఎమ్మెల్యే ఆల క్యాంప్ కార్యాలయంలో శనివారంభూత్పూర్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్,బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ బాలకోటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాలకోటికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు,నాయకులు కేక్ కట్ చేసిస్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,మున్సిపల్‌చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధన్వాడ గ్రామస్తులకు చట్టాలపై అవగాహన



**ధన్వాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం కేంద్రంలో కిస్టాపూర్, రాంకిష్టయ్యపల్లి గ్రామాలలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ..వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సలహాలు అందించేందుకు జిల్లా కోర్టులో న్యాయవాదులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని భారత ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే అధికారులకు సహకరించండి

**పెబ్బేరు డిసెంబరు28 ప్రభాతవార్త :** పెబ్బేర్ మండల వై శాఖాపురం గ్రామ నందు, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు గ్రామస్తులంత వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది, కావలి గోవిందు నాయుడు గ్రామ ప్రజలను కోరారు. ప్రజలు వారి ఆధార్ కార్డు, లేక కరెంట్ బిల్లు, లేక ఇంటి పన్ను, ఆధారాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి కలిసి, పేరును నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఈనెల 31 తేదీ వరకు మాత్రమే ఉన్నందున, ఇల్లు లేని నిరుపేదలు అందరూ వినియోగించుకోవాలని గోవిందు నాయుడు కోరారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ పుష్పలత, జూనియర్ అసిస్టెంట్ వంశీనాథ్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది మీ ఇళ్ల దగ్గరికి వచ్చిమీ వివరాలను సేకరిస్తున్నారు. ప్రజలంతా అధికారులకు సహకరిస్తూ ,ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను విజయవంతం చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులుసింగిల్‌విండో ఉపాధ్యక్షుడు జక్కుల ఆంజనేయులు, ఆటో మధు,మాజీవార్డ్ మెంబర్‌నాగరాజు,అధికారులుప్రజలు పాల్గొన్నారు.